
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# నేడే కొత్త పాటను ఆవిష్కరించనున్న జర్నలిస్ట్ కేపి..

## ఈ పాటను ఆవిష్కరణన చేయనున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**జర్నలిస్టుగా, కళాకారుడుగా,సేవకుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా వెలుగొందుతున్న మన జర్నలిస్ట్ కేపీ తన కొత్త పాటను శుక్రవారం ఉదయం 10 గంటలకు మొబైల్ అడ్డాలో విడుదల చేయబోతున్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిల చేతుల మీదుగా కేపీ మ్యూజిక్ ఛానెల్, కవర్ సాంగ్ ను విడుదల చేస్తారు. విశిష్ట అతిథులుగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్,పట్టణ అధ్యక్షులు కే చెన్నయ్య,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్,కృష్ణ మహేష్ ప్రజాసేన ఆల్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.డి ఖాదర్ గోరి,సూపర్ స్టార్ కృష్ణ వీరాభిమానులు తాండ్ర శ్రవణ్ రెడ్డి,కస్తూరి రంగనాథ్,తదితరులు విశిష్ట అతిథులుగా పాల్గొనే ఈ కార్యక్రమానికి మీడియా మిత్రులందరూ హాజరై ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నా అని కేపీ అన్నారు.

# కేశంపేట మండలంలో బీఆర్ఎస్ నాయకులను పరామర్శించి మనోధైర్యం కల్పించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

## తొమ్మిది రేకుల,లేమామిడిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

### నేరుగా లబ్ధిదారుల గ్రామానికి వెళ్లి స్థానిక నాయకుల చేతులమీదుగా చెక్కులు అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..





**ప్రజావినికిడి,(కేశంపేట):**కేశంపేట మండలం బీఆర్ఎస్ తొమ్మిది రేకుల గ్రామ కమిటీ అధ్యక్షులు గోష్క నర్సిమా,నాగిళ్ళ బాలరాజ్,లేమామిడి మాజీ ఉపసర్పంచ్ మన్మధ రెడ్డి,యం.డి. బషీద్ లు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలకు గురైన కారణంగా వారి స్వగృహాలకు స్థానిక మండల నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.అలాగే కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బుడుగు బాలయ్య అలాగే లేమామిడి గ్రామానికి చెందిన వెంకట లక్ష్మమ్మ లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక నాయకుల చేతులమీదుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు మరియు ప్రజలు అత్యవసర వైద్య సహాయార్థం సీఎంఆర్ఎఫ్ అదేవిధంగా ఎల్ఓసి ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కేశంపేట వైస్ ఎంపిపి సురేందర్,కేశంపేట మాజీ సర్పంచ్ తలసాని వెంకట్ రెడ్డి,తొమిది రేకుల మాజీ సర్పంచ్ బాల్ రాజ్ గౌడ్,మాజీ ఎంపిటిసి యాదయ్య,మాజీ ఉపసర్పంచ్ రాంరెడ్డి,లేమామిడి మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రాంచందర్,పోమాల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,కాకునూర్ మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి,లింగందాన మాజీ సర్పంచ్ మధుసూదన్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ సుదర్శన్ గుప్త,బిఆర్ఎస్ నాయకులు నాగరాజు,నాగిళ్ళ వెంకటేష్,రామస్వామి,తిరుపతి రెడ్డి,జగన్ రెడ్డి, క్రిష్ణ,ఆంజనేయులు,యాదయ్య గౌడ్,మల్లేష్, అమరేందర్ రెడ్డి,ఫైజాన్,తలసాని ప్రవీణ్ రెడ్డి,రామాంజన్, రజినీకాంత్ గౌడ్,మురళి నాగరాజు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వమే ప్రయివేట్ స్కూల్ లకు ఇబ్బడి ముబ్బడిగా పర్మిషన్లు ఇచ్చి ప్రోత్సహిస్తుంది

### వారం రోజులగా కురుస్తున్న వర్షాలకు పైకప్పు పెచ్చులూడుతున్న ప్రభుత్వ పాఠశాల భవనాలు..

### మండలంలోని ప్రభుత్వ స్కూల్ లన్నిటిని ప్రభుత్వమే పునర్మించాలి.. -సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్దుల జంగయ్య..




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నియోజకవర్గం కొందుర్గు మండల పరిధిలో కొత్త ఆగిరాల ప్రాథమిక పాఠశాల ఈ వారం రోజులు కురుస్తున్న వర్షాలకు పెచ్చులూడి పడుతున్నాయని, పిల్లలు పాఠశాలలో ఉన్న సందర్భంలో వాళ్ల తలలపై పడితే తలలు పగిలే పరిస్థితి ఉందని ఇలాంటి పాఠశాలలను వెంటనే మరమ్మతులు చేసి లేదా కూల్చివేసి కొత్తగా నిర్మించాల్సిన అవసరం ప్రభుత్వానికే ఉందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్ధుల జంగయ్య,సిపిఐ మండల కార్యదర్శి భాగాల నరసింహ నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వమే ప్రవేట్ స్కూల్ లకు ఇబ్బడి ముబ్బడిగా పర్మిషన్లు ఇచ్చి ప్రైవేట్ విద్యారంగాన్ని పెంచి పోషిస్తుందని ఇలాంటి తరుణంలో ప్రభుత్వ స్కూల్లలో వసతులు కరువయ్యాయని,అందులో భాగంగా ఇలాంటి పరిస్థితులు నెలకొని ఉన్నాయని వారు ఆరోపించారు.ప్రభుత్వ పాఠశాలలు ఎప్పుడో నిర్మించబడ్డాయని కొత్తగా ఏ ఒక్కటి కూడా పునర్ నిర్మాణానికి నోచుకోవడం లేదని పాఠశాలల్లో వంట రూమ్,బాత్రూమ్,కరెంట్ సౌకర్యాలు లేనిపరిస్థితుల్లో ప్రభుత్వ స్కూల్లో పిల్లలు చదువుకోవాలంటే ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉన్నది. అందుకే అప్పులు చేసి పిల్లలను ప్రైవేటు స్కూళ్లలో చేర్పిస్తున్నారని బారమైన వారి బతుకులు బాగుపడాలని ఉద్దేశంతో చదువుల కోసం ఎంత అప్పు అయినా చేస్తున్నారు ప్రభుత్వ స్కూళ్లలో వసతులు కల్పించి సౌకర్యాలు అన్నీ కూడా ఏర్పాటు చేసి మంచి విద్యను అందిస్తే ప్రైవేట్ స్కూల్లో వైపు పిల్లల తండ్రి తండ్రులు చూసే పరిస్థితి ఉండదని వారన్నారు.ప్రభుత్వ స్కూల్లో చదువుతున్న పిల్లలందరూ వ్యవసాయ కార్మికులు పేద రైతులు పేదల పిల్లలేనని ప్రభుత్వాలకు ఓట్లు వేసి గెలిపించేది కూడా పేద ప్రజలేనని తెలియజేశారు వారి సంక్షేమాన్ని విస్మరించకూడదని వారు హితవు పలికారు వెంటనే మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రభుత్వ పాఠశాలను ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు పరిశీలించి మరమ్మతులు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.



## రానున్న ఖరీఫ్ సీజన్లో ధాన్యాన్ని సేకరించేందుకు

# అన్ని చర్యలు తీసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.




**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**గురువారం నాడు అదనపు కలెక్టర్ ఛాంబర్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం జిల్లాలో 33వేల హెక్టార్ల ధాన్యం సేకరణ అంచనా వేసినందున,ఎక్కడ కూడా సమస్య తలెత్తకుండా ముందస్తుగా గుర్తించి పరిష్కరించాలన్నారు. ధాన్యం కొనుగోలుకై 33 కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు ఎలక్ట్రానిక్ పరికరాల పనితీరును మరొకసారి పరిశీలించాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన పరికరాలను,గన్నీ బ్యాగులను, టార్పిలిన్స్ అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో పౌర సరఫరాల శాఖ అధికారి వనజాత,జిల్లా మేనేజర్ గోపికృష్ణ,డీఆర్డీఓ శ్రీలత,వ్యవసాయ శాఖ అధికారి ఉష,జిల్లా కో ఆపరేటివ్ అధికారి సుధాకర్,మార్కెటింగ్ శాఖ అధికారి రియాజుద్దీన్,ఇతర అధికారులు పాల్గొన్నారు.



# బోనాల ఉత్సవంలో సీపీ సుధీర్ బాబు

**ప్రజావినికిడి(మహేశ్వరం):**
మహేశ్వరం మండల కేంద్రంలోని పోచమ్మ బోనాలను గురువారం రోజు మహేశ్వరం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.ఈ బోనాల ఉత్సవాలలో రాచకొండ సీపీ సుధీర్ బాబు,మహేశ్వరం జోన్ డీసీపీ సునీత రెడ్డి,ఏసీపీ జానకీ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# పెద్దమ్మలవాన్ల ప్రజలకు విద్య ప్రాముఖ్యత వివరించిన..

### జగిత్యాల లేబర్ కమిషనర్ కోలా ప్రసాద్..



**ప్రజావినికిడి, (కరీంనగర్):**
21 ఆగస్టు నాడు తెలంగాణ సంచారజాతుల మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షురాలు కోట అనిత ఎల్లమ్మ గారి ల సహకారంతో ఇబ్రహీంపట్నంలోని పోచమ్మల గల్లీలోని పెద్దమ్మల బాండ్లను జగిత్యాల జిల్లా లేబర్ కమిషనర్ గారిని కలవడం జరిగినది లేబర్ కమిషనర్ కోలా ప్రసాద్ గారు పెద్దమ్మల వాండ్ల ప్రజలను ఉద్దేశించి పిల్లలను పనిలో పెట్టకుండా బడికి పంపాలని సూచన చేశారు. మరియు మీ ప్రజలు ఆడవారు మగవాళ్ళు కూడా దూరవిద్య ద్వారా పదవ తరగతి నుండి పై చదువులు కూడా చదువుకోవాలని విద్య ద్వారానే మీ యొక్క జాతులు అభివృద్ధి చెందుతాయి అని పెద్దమ్మలమానుల ప్రజలకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఆర్ సూరయ్య రాగుల నడిపి పోశయ్య డి. బుర్రన్న డి లక్ష్మి రావుల మారన్న పాల్గొనడం జరిగినది.

# కమ్మదనం బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా వృద్ధుల దినోత్సవం వేడుకలు..

### చిన్నారులను అలరించిన అమ్మమ్మ , తాతయ్య లా ఆటపాటలు..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
విద్యార్థులు వృద్ధులకు మద్దతునిస్తూ సమాజంలో వారి భాగస్వామ్యాన్ని గుర్తించి,అభినందించడం కోసం వృద్ధుల దినోత్సవం నిర్వహించుకుంటున్నామని చెప్పారు ప్రిన్సిపాల్ విద్యుల్లత.గురువారం జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం కమ్మదనం బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా వృద్ధులతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం విద్యార్థులతో సన్మానించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,మన కన్నా వయసులో పెద్దవారిని మరి ముఖ్యంగా వృద్ధులను గౌరవించాలని,వారి జీవిత అనుభవాలను,సలహాలు,సూచనలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు.చిన్నతనంలో వాళ్లు మనపై చూపిన ప్రేమ గుర్తించి,చివరి సమయంలో వారిని చక్కగా చూసుకోవాలని విద్యార్థులకువివరించారు.అనంతరం విద్యార్థులతో చిరు సత్కారం చేయించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



